# సూర్య

www.suryaa.com


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

18 వ వసంతంలోకి

గురువారం 20 ఫిబ్రవరి 2025


# వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు

## అవసరమైన చర్యలు అన్ని చేపట్టాలి : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



✦ బిల్లుల వసూలు పట్ల నిర్లక్ష్యం వస్తే కఠిన చర్యలు తప్పవు. ✦ ఆర్డీవోలు, ప్రత్యేక అధికారులు మున్సిపల్ కమిషనర్లు బిల్ కలెక్టర్లకు సహకరించాలి.



✦ మిషన్ భగీరథ, గ్రామీణ మంచినీటి సరఫరా, పంచాయతీ రాజ్ , రెవెన్యూ నీటిపారుదల శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష. ✦ గ్రామపంచాయతీ లు, మున్సిపాలిటీలలో 100% పనులు వసూలు చేయాలి.

మిగతా 4లో

# అక్రమ కట్టడాలపై దృష్టి సారించాలి

## : జిల్లా కలెక్టర్.ఎం.మను చౌదరి





సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లాలోని 5 మున్సిపాలిటీలో వచ్చే ఆర్థిక సంవత్సరం మున్సిపల్ బడ్జెట్ ప్రిపరేషన్ గూర్చి మున్సిపల్ కమిషనర్, మెప్మా, మున్సిపల్ ఇంజనీర్ అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి బుధవారం రోజున సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడ్జెట్ ప్రిపరేషన్ లో అన్ని అంశాలను దృష్టిలో పెట్టుకొని రూపొందించాలన్నారు. ముఖ్యంగా మున్సిపల్ యొక్క ఆదాయ వనరులైన ఇన్కమ్ టాక్స్, ప్రాపర్టీ టాక్స్, మరియు ఇతరత్రా గ్రాండ్ లను అన్ని దృష్టిలో పెట్టుకోవాలన్నారు. వచ్చిన ఆదాయం లో మున్సిపల్ సిబ్బంది జీతాలు, ఎలక్ట్రిసిటీ బిల్, వాటర్ సప్లయ్, శానిటేషన్ పనులతో పాటు తప్పనిసరిగా బడ్జెట్ లో 10% గ్రీన్ బడ్జెట్ అయితే పెట్టాలని సూచించారు. మున్సిపాలిటీలలో టాక్స్ కలెక్షన్ మార్చ్ 15వరకు పూర్తి చెయ్యాలని మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. మున్సిపాలిటీలలో అక్రమంగా నిర్మించిన కట్టడాలపై దృష్టి సారించాలని అన్ని వివరాలు వెరిపై చేశాక నిజనిర్ధారణ జరిగితే కూల్చివేత సైతం జరపాలని ఆదేశించారు. టాక్స్ కలెక్షన్ చాలా సంవత్సరాల రేట్ కాకుండా జొనల్ వారీగా కొత్తగా జారి చేసిన రేట్ ప్రకారం వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వచ్చే వేసవి కాలం దృష్టిలో ఉంచుకుని అన్ని మున్సిపాలిటీలో ఎక్కడ కూడా తాగునీటి కొరత రాకుండ చుసుకోవలని గతం లో నీటి కొరత ఉన్న ప్రాంతాలని గుర్తించి మిషన్ భగీరథ కాకుండా గవర్నమెంట్ పంప్ సెట్ లను అన్ని రిపేర్లు చేసి రెఢీ గా ఉంచుకోవాలన్నారు. క్రితం టియుఎఫ్ఐడిసీ కింద చేపట్టిన నిర్మాణాలను సైతం పూర్తి చెయ్యాలని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ లు ఆశ్రిత్ కుమార్, మల్లికార్జున్, నర్సయ్య, శ్రీనివాస్ రెడ్డి, నాగేందర్, పబ్లిసిటీ హెల్త్ డి ఈ లు మహేష్, ప్రేరణ, మెప్మ పిడి హన్మంతు రెడ్డి, ఏఈ, అర్ఐ లు తదితరులు పాల్గొన్నారు.

# ఇష్ట కళాశాల విద్యార్థి పి.కార్తీక్ ను అభినందించిన

## : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...ఇటీవల జేఈఈ మెయిన్స్ ఫలితాలలో సంగారెడ్డి పట్టణానికి చెందిన ఇష్ట జూనియర్ కళాశాల విద్యార్థి పి.కార్తీక్ 99.17 పర్సంటైల్ సాధించి ప్రతిభ కనబరిచిన సందర్భంగా బుధవారం కలెక్టర్ క్రాంతి వల్లూరు తన కార్యాలయంలో విద్యార్థినీ సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో లక్ష్యం పెట్టుకొని చదవాలన్నారు. విద్యార్థులు ఇష్టంతో చదివితే మంచి విజయాలు సాధించవచ్చునని అన్నారు. కళాశాల యాజమాన్యానికి, అధ్యాపకులకు అభినందనలు తెలియజేశారు. ఇష్ట కళాశాల డైరెక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ అనుభవం కలిగిన అధ్యాపక బృందం క్రమశిక్షణతో విద్యార్థులకు చదువుల్లో నైపుణ్యం అందించడంలో ఇష్ట కళాశాల ముందుంటుందని కలెక్టర్కు తెలిపారు. ప్రణాళిక బద్ధంగా విద్య ను బోధించడం మా కళాశాల ప్రత్యేకత అని కలెక్టర్కు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ రవి కిరణ్ రెడ్డి, అకాడమిక్ ప్రిన్సిపల్ ప్రభాకర్, వైస్ ప్రిన్సిపాల్ షేక్ ఇబ్రహీం పాల్గొన్నారు.

# కేంద్రీయ విద్యాలయం నిర్మాణానికి అనువైన స్థలాన్ని గుర్తించాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : కేంద్రీయ విద్యాలయం నిర్మాణం చేపట్టడానికి అనువైన స్థలాన్ని గుర్తించే ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులు ఆదేశించారు. బుధవారం హవేలి ఘనపూర్ మండల కేంద్రంలో మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, తాసిల్దార్ సింధు రేణుక తో కలిసి కేంద్రీయ విద్యాలయం నిర్మాణానికి 5 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హవేలీ ఘన్పూర్ మండల కేంద్రంలో కేంద్రీయ విద్యాలయం నిర్మాణం చేపట్టేందుకు భూమిని గుర్తించే ప్రక్రియ లో భాగంగా ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించడం జరిగిందని, సంబంధిత నివేదికలు తయారుచేసి వాటి ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని, కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, తాసిల్దార్ సింధూ రేణుక, తదితరులు పాల్గొన్నారు.



# ఉరి వేసుకుని ప్రొఫెసర్ మృతి

మునిపల్లి మేజర్ న్యూస్: ఫ్యానుకు ఉరివేసుకొని ఓ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ మృతి చెందిన సంఘటన కంకుల్ గ్రామ శివారులో బుధవారం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి మునిపల్లి ఎస్సై రాజేష్ నాయక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జార ండ్ రాష్ట్రానికి చెందిన కుమార్ (36) అనే ప్రొఫెసర్ సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం కంకోల్ గ్రామ శివారులో గల వోక్సన్ యూనివర్సిటీలో నివాసం ఉంటూ ఈ స్కూల్ ఆఫ్ ఆర్ట్ అండ్ డిజైనర్
ప్రొఫెసర్ గా పనిచేస్తున్నాడు. అయితే ఏం జరిగిందో ఏమో కానీ యూనివర్సిటీలోని రూమ్ లో ఫ్యాన్ కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాగా ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై రాజేష్ నాయక్ తెలిపారు.

# సైబర్ క్రైమ్ బాధితులకు అండగా నిలవడం అభినందనీయం

**● హెచ్ ఎఫ్ సి వి ఫౌండేషన్ తృతీయ వార్షికోత్సవంలో పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ**

**● సంస్థ సేవలను కొనియాడిన ఏసిపి హన్మంత్ రావు ● ఎల్లవేళలా సైబర్ క్రైమ్ బాధితులకు అండగా ఉంటాం ● హెచ్ ఎఫ్ సి వి ఫౌండషన్ స్థాపకుడు పులి అరవింద్ కుమార్**



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : హెచ్ ఎఫ్ సి వి ఫౌండషన్ సైబర్ క్రైమ్ బాధితులకు అండగా నిలవడం అభినందనీయమని పిఏసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. బుధవారం కేపీహెచ్బి బస్టాప్ సమీపంలోని పి ఎన్ ఆర్ ఎంపైర్ లో జరిగిన హెల్ప్ ఫర్ సైబర్ విక్టిమ్స్ ఫౌండేషన్ తృాఎతీయ వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హెచ్ ఎఫ్ సి వి ఫౌండషన్ ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వివిధ రకాలుగా సైబర్ క్రైమ్ నేరాలకి గురైన బాధితుల సమస్యలను పరిష్కరించడం, ఎందరో జీవితాలకు భరోసాని, ధైర్యాన్ని ఇవ్వడం హెచ్ ఎఫ్ సి వి ఫౌండషన్ కి, స్థాపకుడు పులి అరవింద్ కుమార్ కె చెందిందిన్నారు. బాలానగర్ జోన్ ఏసిపి హన్మంత్ రావు మాట్లాడుతూ మూడు సంవత్సరాలుగా సైబర్ క్రైమ్ బాధితులకు సేవలందించడం అభినందనీయమని కొనియాడారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హెచ్ ఎఫ్ సి వి ఫౌండషన్ స్థాపకుడు పులి అరవింద్ కుమార్ మాట్లాడుతూ 2022 ఫిబ్రవరి 19న ప్రారంభమయిన తమ సంస్థ మూడవ వార్షికోవత్సవం చేసుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. సంస్థ ఎల్లవేళలా సైబర్ క్రైమ్ బాధితులకు అండగా నిలుస్తుందని, తమ సేవలు మునుముందు ఇలాగే కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగద్గిరి గుట్ట సీఐ నర్సింహా, జీడిమెట్ల సీఐ మల్లేష్, ఎస్ ఐ లు శంకర్, రవి కిరణ్, అబ్దుల్, అడ్వకేట్ శ్వేత, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఇమ్మడి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హిందు ఉద్యోగుల హక్కుల కోసం పోరాడుతాం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ముస్లిం ఉద్యోగుల మాదిరిగానే హిందువులకు కూడా వారి పండగల పవిత్ర రోజులలో ముందస్తుగా ఇంటికి వెళ్లేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అవకాశం కల్పించాలని ఓబీసీ మోర్చా సెంట్రల్ హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ కోరారు. ఈ మేరకు మంగళవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ..ఇస్లామిక్ దేశం పాకిస్థాన్లో, రంజాన్ పవిత్ర మాసంలో ప్రభుత్వ ఉద్యోగస్తులు మధ్యాహ్నం 3.30 గంటలకే ఇళ్లకు వెళ్లిపోవడానికి అనుమతి ఉంటుంది.సెక్యులర్ దేశం భారతదేశంలో, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న తెలంగాణలో కూడా హైదరాబాద్లో రంజాన్ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగస్తులకు సాయంత్రం 4 గంటలకు ఇంటికి వెళ్లే అనుమతి కల్పించడం జరిగింది.అయితే, ఇదే సౌలభ్యం హిందువుల ప్రధాన పండుగలైన ఉగాది, శ్రీరామనవమి, దసరా, దీపావళి వంటి సందర్భాల్లో హిందూ ఉద్యోగస్తులకు కూడా ఉంటుందా? అని ప్రశ్నించారు.హిందువుల పండుగల సమయంలో కూడా ఉద్యోగులకు ఇలాంటి సడలింపులు కల్పించే ధైర్యం తెలంగాణ ప్రభుత్వం చేస్తుందా? లేక హిందువుల హక్కులను నిర్లక్ష్యం చేస్తూ మతపరమైన తేడాలను స్పష్టంగా చూపిస్తుందా అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హిందూ ఉద్యోగుల పట్ల పక్షపాత ధోరణిని అవలంబిస్తే, బీజేపీ ఓబీసీ మోర్చా తరఫున వారి హక్కుల కోసం గళమెత్తి పోరాడుతామని ఆయన హెచ్చరించారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మెట్రో కారిడార్ ఏర్పాటు చేయాలని ప్రజా సంఘాల డిమాండ్



కొంపల్లి మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మెట్రో కారిడార్ ఏర్పాటు చేయాలని ప్రజా సంఘాల డిమాండ్ బుధవారం ఐఎన్టియుసి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ దళిత సంక్షేమ సంఘం అధ్యక్షులు భూదల అమర్ బాబు, జాతీయ దళిత సేన అధ్యక్షులు జేమ్స్, జై భీమ్ సేన అధ్యక్షులు మంచినీటి అంజన్న, దళిత ఐక్యవేదిక కన్వీనర్ ఎన్ వై అశోక్, కార్మిక నాయకుడు ఏం జనార్ధన్ లు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కునికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ జగద్గిరిగుట్ట కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల పారిశ్రామిక, షాపూర్ నగర్ పారిశ్రామిక వాడ, బొంతపల్లి పారిశ్రామిక వాడ వరకు విస్తరించిన కుత్బుల్లాపూర్ నుండి గండి మైసమ్మ సూరారం షాపూర్ నగర్ బాలానగర్ వై జంక్షన్ కూకట్పల్లి వరకు మెట్రో కారిడార్లు ఏర్పాటు చేయాలని కోరారు. దీనివలన పేద ప్రజలకు కార్మికులకు రవాణా సౌకర్యం ఏర్పడుతుందని, గత పది సంవత్సరాల నుండి బాలనగర్ నుండి గండి మైసమ్మ వరకు విపరీతమైన రద్దీ ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి మేడ్చల్ షామీర్పేట కారిడార్లు విస్తరిస్తున్నారని దానిలో భాగంగానే ఓవర్ నుండి వై జంక్షన్ వరకు కారిడార్ని విస్తరించాలన్నారు. స్పందించిన ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కు సీఎం దృాఎష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## శివాజీ ఆశయాల సాధనకు యువత కృషి చేయాలి : మాజీ కౌన్సిలర్ బుచ్చి రెడ్డి



కొంపల్లి మేజర్ న్యూస్ : హిందూ సామ్రాజ్య స్థాపన కోసం కృాఎషిచేసిన, పోరాడిన యోధుడు శివాజీ ఆశయాల సాధనకు యువత కృాఎషి చేయాలని మాజీ కౌన్సిలర్ బి బుచ్చి రెడ్డి అన్నారు. బుధవారం బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు జరిగాయి. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరాఠా స్వతంత్ర రాజ్య స్థాపకుడు అయిన చత్రపతి శివాజీ పరిపాలనాధ్యక్షుడుగా పేరుపొందారని అన్నారు. ఈ కార్యక్రమంలో 19 వార్డ్ మాజీ కౌన్సిలర్ బి బుచ్చి రెడ్డి, సూర్య, వంశీ, యోగి, విష్ణ, బిజెపి నాయకులు గోటికే శివ, శ్రీనివాస్, శివ, బాలకృాఎష్ణ గుడ్ల జగదీష్ సామాజికవేత్త తదితరులు పాల్గొన్నారు.

## ఎత్తుకు పైఎత్తు వేసే అపర చాణక్యుడు శివాజీ : మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఎత్తుకు పైఎత్తు వేసే అపర చాణక్యుడు శివాజీ మహారాజ్ అని, యువతరంలో యువత ఛత్రపతి శివాజీ మహారాజ్ ను ఆదర్శంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని శ్రీరామ్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఛత్రపతి మహారాజ్ వీరత్వానికి ప్రతీక అని, అతని ధైర్యసాహసాలు మన అందరికీ ఆదర్శం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చి రెడ్డి, శివకుమార్ గౌడ్, గుమస్త మధుసూదన్, అశోక్, రషీద్ బేగ్, పులి రాజు, రాజు యాదవ్, గణేష్,మురళి క్రిష్ణ, లాల్ మహమ్మద్ భాస్కర్, కృాఎష్ణ యాదవ్, నరేష్ గౌడ్,సుజిత్ రెడ్డి, అఖిల్, సంతోష్ యాదవ్, నరేందర్, ఈగ ఆంజనేయులు, కొండయ్య, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు... తిరుపతిరావు

**జననేత ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదిన వేడుకలు**

**మాధవరం కృష్ణారావు యువసేన ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం**



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి నియోజకవర్గ అభివృాఎద్ధి ప్రదాత ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు అని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎంకెఆర్ యువసేన అధ్యక్షులు మొలుగు తిరుపతిరావు అన్నారు. హ్యాట్రిక్ ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు జన్మదిన సంధర్భంగా మాధవరం కృాఎష్ణారావు యువసేన నాయకులు ఆధ్వర్యంలో సెయింట్ థెరిస్సా హాస్పటల్ లో రక్తదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వసంతరావు, రాధాకృాఎష్ణ, ప్రమోద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# 'ఏపీ గ్రూప్2 పరీక్షల్లోని రోస్టర్ విధానంలోని తప్పులు సరిదిద్దాలి'

## -సిటీసెంట్రల్ లైబ్రరీ ఏపీ విద్యార్థుల డిమాండ్





ముషీరాబాద్,మేజర్‌న్యూస్ః గ్రూప్2 నోటిఫికేషన్‌లో రోస్టర్ విధానంలో తప్పులు సరిదాద్దాకే మెయిన్స్‌పరీక్ష నిర్వహించాలని సిటీసెంట్రల్ లైబ్రరీలో చదువుకుంటున్న ఏపీనిరుద్యోగ యువత ఆందోళన చెందారు. ఈమేరకు మొదటిగా ధర్నా,నిరసన చేయాలని తలచారు. అనుమతులు లేవని పోలీసులు అడ్డుకోవడ మే కాకుండా ప్రెస్ మీట్‌నిర్వహించుకునే వెసులుబాటు కల్పించడంతో నిరుద్యోగ అభ్యర్థులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఏపీలో గ్రూప్2 మెయిన్స్‌పరీక్ష కోసం సుమారుగా 92250 మంది అభ్యర్థులు ఈనెల 23న నిర్వహించే పరీక్షలో పాల్గొంటున్నారని విద్యార్థులు తెలిపారు.గత ప్రభుత్వం 5యేళ్ళల్లో ఇచ్చిన ఒకే ఒక్క నోటిఫికేషన్ గ్రూప్2 నోటిఫికేషన్ అని తెలిపారు.ఈ నోటిఫికేషన్‌లో రోస్టర్ విధానంలో చాలా తప్పులు ఉన్నాయని విద్యార్థుళు ఆందోళన చెందుతున్నట్లు పేర్కొన్నారు.కొత్తప్రభుత్వం వచ్చి 8 నెలలు గడిచాయి. రోస్టర్ విధానంలో తప్పులు ఉన్నాయని ఏపీపీఎస్సీ పేర్కొందని, తప్పులు సరిచేయకుండా పరీక్షలు నిర్వహించడం తగదని విద్యార్థులు పేర్కొన్నారు.ఈమేరకు ఏపీ ఐటీ మంత్రి నారా లోకేశ్‌కు కూడా తాము వినతిపత్రంసమర్పించామని అభ్యర్థులు తెలిపారు. సురేశ్, రత్న, శాంతిలత,షేక్ హసీనా, అంజన్, గోపి తదితరులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

# స్కూల్ విద్యార్థులకి బహుమతి ప్రధానం చేసిన చత్రపతి యువసేన

కొల్చారం మేజర్ న్యూస్: చత్రపతి శివాజీ జన్మదిన సందర్భంగా మండల కేంద్రంకొల్చారం స్కూల్ విద్యార్థులకు ఆట పోటీలు నిర్వహించగా అందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారుబుధవారం ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా మండల కేంద్రమైన కూల్చారం గ్రామంలో ఛత్రపతి యువసేన ఆధ్వర్యం లో శివాజీ ర్యాలీ ఘనంగా నిర్వహించడం జరిగింది. శివాజీ జయంతి సందర్భంగా మంగళవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీలలో గెలిచిన విద్యార్థులకి బుధవారం రోజున బహుమతులు అందచేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు పాల్వంచ దీక్షిత్ ఉపాధ్యక్షుడు పేటరి సాయి మరియు సభ్యులు సాకేత్, సాయి విశ్వాస్, అఖిల్, టెక్మల్ సాయి, పి.ప్రసాద్, వెంకటేష్, శ్రీహరి, సి హెచ్ మల్లేశం, సతెల్లి శ్రీనివాస్ పి. క్రాంతి తదితరులు పాల్గొన్నారు.





# క్రిమి సంహారక మందుల వాడకంపై రైతులకు అవగాహన

మద్దూర్/మేజర్ న్యూస్ : క్రిమిసంహారక మందుల వాడకంపై మద్దూరు మండలంలోని సలకాపూర్ గ్రామంలో ఇన్సెక్టి సైడ్స్ ఇండియా ఆధ్వర్యంలో మందుల వినియోగంపై కంపెనీ ప్రతినిధులు బుధవారం రైతులకు అవగాహన కల్పించారు. సందర్భంగా కంపెనీ ప్రతినిధులు గడిపే అనిల్ కుమార్ శ్రీనివాస్ లు మాట్లాడుతూ క్రిమి సంహారక మందులు పిచికారి చేసే సమయంలో శరీరాన్ని పూర్తిగా కప్పుకునే విధంగా దుస్తులు ధరించాలని ముఖానికి మాస్క్ పెట్టుకోవాలని సూచించారు. అదేవిధంగా సిగరెట్ బీడీలు త్రాగకూడదని చేతులను పరిశుభ్రంగా శుభ్రం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు భాస్కర్ నాగరాజు ఉపేందర్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# పురుషుల పొదుపు సంఘం ద్వారా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



కోహెడ మేజర్ న్యూస్: మండలంలోని తీగలకుంటపల్లి గ్రామం లో పురుషుల పొదుపు సంఘం ద్వారా మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం బుధవారం మృతుడు తాడిచెట్టి రమేష్ ఇటీవలే మరణించగా వారి కుటుంబానికి పొదుపు సంఘం ద్వారా జిఎస్ఎఫ్(1)30000 రూపాయలు,జిఎస్ ఎఫ్(2)30000 రూపాయలు,అభయ నిధి ద్వారా 10వేల రూపాయలు మొత్తం రూపాయలు 70000 రూపాయలను సంఘ అధ్యక్షులు మెతుకులింగారెడ్డి నామిని కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పాలకవర్గ సభ్యులు మెట్టు సంజీవరెడ్డి,తడకల రాజగోపాల్ రెడ్డి,వట్టిపెల్లి శ్రీనివాస్ రెడ్డి,ఇట్టిరెడ్డి రజనీకాంత్ రెడ్డి,దయ్యాల మహేందర్,ఎండి చాంద్ పాస్,ఘనకులు దయ్యాల రాజు,సంఘ సభ్యులు ఇట్టి రెడ్డి నరసింహారెడ్డి,వట్టిపల్లి హనుమంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పాలన



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : పెద్దశంకరంపేట మండలం పరిధి లొని రామోజిపల్లి ప్రాథమిక పాఠశాలలో బుధవారం స్వయంపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలుగా సాయి అక్షిత ఉన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. స్వయంపాలనలో HM భోజ్య sir, ఉపాధ్యాయులు జయలక్ష్మి, విజయలక్ష్మి, శ్రీనివాస్, రజిత లు పర్యవేక్షించారు.

## కొమరవెల్లి లో దుమారం సినిమా షూటింగ్



కొమురవెల్లి,మేజర్ న్యూస్ : కొమరవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం సన్నిధిలో ప్రముఖ హీరో సుమన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న దుమారం సినిమా షూటింగ్లో భాగంగా బుధవారం రోజున స్థానిక కళాకారుడు చంటితోపాటు తునికి కల్ల కుచెందిన శివాని దుద్దెడకు చెందిన మనిషా శృతిక గజ్వేల్ కు చెందిన ప్రముఖ డాన్సర్ వినీత నటించారు. ఈ సందర్భంగా చంటి మాట్లాడుతూ నేడు సినిమాలలో అవకాశంలో లభించడం అంటే ఒక వరంగా మారిన తరుణంలో స్థానిక కళాకారులకు అవకాశం కల్పించినందుకు సినిమా డైరెక్టర్ జేఎల్బికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సినిమాకి పాటలు పూర్వ ప్రజ్ఞాపూర్ డిపోలో మేనేజర్ గా పనిచేసిన పాల్ పాటలు రచించడం జరిగింది. సినిమా మ్యూజికల్ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# బైక్, టిప్పర్ డికొని ఒకరు మృతి, ఒకరికి తీవ్ర గాయాలు

కొండాపూర్ మేజర్ న్యూస్ : కొండాపూర్ మండలంలోని మల్కాపూర్ కూడలి వద్ద ఒకరు మృతి చెందిన సంఘటన బుధవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మారేపల్లి వాస్తవ్యులైన గంజాయి ప్రకాష్ తండ్రి వెంకటయ్య వయస్సు 25 సంవత్సరాలు వ్యవసాయ కూలీ జీవనం కొనసాగిస్తుండేవాడు. బుధవారం మధ్యాహ్నం మల్కాపూర్ చౌరస్తా నుండి మల్కాపూర్ గ్రామానికి వెళుతుండగా బైక్, టిప్పర్ డికొని టిప్పర్ టైర్ల కింద పడి ప్రకాశం యువకుడు సంఘటన స్థలంలోని చనిపోయాడు. బైక్ పై వెనుక కూర్చున్న వ్యక్తి కి తీరా రక్తస్రావం జరిగి గాయాలపాలు అయ్యాడు. విషయం తెలుసుకొని సంఘటన స్థలానికి వచ్చిన కొండపూర్ ఎస్సై హరి శంకర్ గౌడ్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలంలో ఉన్నటువంటి టిప్పర్ ను స్వాధీనం చేసుకుని విచారణ చేపడతమని ఎస్ ఐ తెలిపారు

# క్రీడాకారులు రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించాలి

*-మార్కుక్ మండల్ బి ఆర్ ఎస్ బి సి సెల్ అధ్యక్షుడు మేకల కనకయ్య ముదిరాజ్*



మర్కుక్ మేజర్ న్యూస్: క్రీడాకారులురాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించాలని మార్కుక్ మండల్ బి సి సెల్ అధ్యక్షుడు మేకల కనకయ్య ముదిరాజ్ అన్నారు మండలంలోని దామరకుంట గ్రామంలో గత పది రోజులు అండర్ 16 కబడ్డీ ఆటల ఏకలవ్య కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు రాజమైన కృష్ణ యాదవు కోచ్ నరేందర్ ఆధ్వర్యంలో నర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం ఏకలవ్య కబడ్డీ అసోసియేషన్ వారికి భోజన ఖర్చుకు క్రీడాకారుల ఖర్చులకు 10.000రూపాయలు అందించి మానవత్వం చాటుకున్న మేకల కనకయ్య ముదిరాజ్ వారితో పాటు దామరకుంట మాజీ ఎం పీ టీ సీ కృష్ణ యాదవ్ పత్తి బాబు యాదవ్ మార్కుక్ మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ చంద్రం గౌడ్ మహేష్ లతిప్ బాలనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేటలో శివాజీ జయంతి శోభాయాత్ర



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా పెద్దశంకరంపేటలో బజ్రాంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్ శివాజీ యూత్, యువజన సంఘాల ఆధ్వర్యంలో బుధవారం శివాజీ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. పేట రామాలయం నుండి బైక్ ర్యాలీ ప్రారంభమై పాతబస్టాండ్, గాంధీ చౌరస్తా మీదుగా ర్యాలీ నిర్వహించారు. కార్యకర్తలు అధిక సంఖ్యలో హజరై కాశాయ జెండాలు చేతపట్టుకొని జైశివాజీ, వీరభవాని, వందేమాతరం. భారతామాతాకీజై, జైశ్రీరాం అంటూ నినాదాలు చేశారు.

# స్వయం పాలనతో బాధ్యతలు తెలుస్తాయి

కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: విద్యార్థులు స్వయం పరిపాలనతో తమ బాధ్యతలను తెలుసుకుంటారని కుకునూరు పల్లి ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు.కుకునూర్ పల్లి మండలంలోని తిప్పారం ప్రాథమిక పాఠశాలలో



విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించారు. డీఈవోగా తేజశ్రీ, ఎంఈఓ గాదీపిక, ప్రధానోపాధ్యాయురాలుగా తస్లీమ్, ఉపాధ్యాయులుగా రిత్విక,కావ్య, ప్రణవి ,కనకరాజు,అన్వేష్,రాజేష్,అసదుల్లా,శివానంద్,రిషి,మెరాజ్ తదితరులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈసందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. సి అర్ పి సంతోష్,ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి,మాధురి తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు అవసరమైన చర్యలు అన్ని చేపట్టాలి: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

✦ మిషన్ భగీరథ, గ్రామీణ మంచినీటి సరఫరా, పంచాయతీ రాజ్ , రెవెన్యూ నీటిపారుదల శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష. ✦ గ్రామపంచాయతీ లు, మున్సిపాలిటీలలో 100% పనులు వసూలు చేయాలి. ✦ బిల్లుల వసూలు పట్ల నిర్లక్ష్యం వస్తే కఠిన చర్యలు తప్పవు. ✦ ఆర్డీవోలు, ప్రత్యేక అధికారులు మున్సిపల్ కమిషనర్లు బిల్ కలెక్టర్లకు సహకరించాలి.





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి .....రానున్న వేసవికాలంలో జిల్లాలో ని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో తాగునీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా అవసరమైన అన్ని మరమ్మత్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు . అన్నారు. బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో మిషన్ భగీరథ, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ పంచాయతీరాజ్ రెవెన్యూ నీటిపారుదల శాఖల అధికారులతో కలెక్టర్ క్రాంతి వల్లూరు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారుల ను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. నీటి ఎద్దడి వున్న ప్రాంతంలో అద్దె బోర్లు తీసుకొని ట్యాంకర్ ఏర్పాటు చేసి అవసరమైన మంచినీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని మున్సిపాలిటీలలో 100% పనులు వసూలు లక్ష్యంగా మున్సిపల్ బిల్ కలెక్టర్లు కమిషనర్లు పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు ఇందుకు ఆర్డీవోలు ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు బిల్ కలెక్టర్లకు సహకరించాలని సూచించారు. టాక్స్ చెల్లిస్తే ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరించి 100% పనులు వసూలు ఎలా మున్సిపాలిటీలలో 100% నీటి పన్ను వసూలు జిల్లాలోని పరిశ్రమలలో కూడా పనులు వసూలు చేయాలని సూచించారు . జిల్లాలో పన్నుల బకాయిలు ఉన్న ప్రభుత్వ కార్యాలయాలకు నోటీసులు జారీ చేయాలన్నారు. మున్సిపాలిటీలలో అదనపు అంతస్తుల కళాశాలభవనాల, పరిశ్రమల నిర్మాణం కోసం దరఖాస్తులను పరిశీలించి వెంటనే పన్నులు వసూలు చేసి అనుమతులు మంజూరు చేయాలని అన్నారు అధికారులకు సూచించారు.జిల్లాలోని మున్సిపాలిటీల పరిధిలో ఉన్న పార్కులకు ప్రజలు ఆరోగ్యం కొరకు, అహ్లాదమ్ కొరకు వస్తుంటారని వాటిలో అవసరమైన అన్ని రకాల పచ్చదనాన్ని పెంపొందించేలా చర్యలు చేపట్టాలని చిన్నపిల్లలకు, పెద్దలకు పార్కులలో అహ్లాదకర వాతావరణ ఉండేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ పార్కులలో రిపేర్లు చేయాలి అధికారులకు సూచించారు. హెచ్ఎండిఏ పరిధిలో చెరువుల పరిరక్షణ ఎఫ్ ఎన్ , పీఎన్ దరఖాస్తులు పరిశీలి ంచి ంి.ఎన్ఓసీలు జారీ చేసేటప్పుడు చెరువులను పరిగణలోకి తీసుకోవాలని ఇరిగేషన్ రెవెన్యూ హెచ్ఎండిఏ మున్సిపల్ అధికారులు కలిసి క్షేత్రస్థాయి పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామాలు పట్టణాలలో రానున్న వేసవిలో తాగునీటి సమస్య తరతకుండా అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు అవసరమైన యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఎక్కడ తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలని,మిషన్ భగీరథ కనెక్షన్లు తాగునీటి పైపులు లైన్ల మరమ్మతులు వెంటనే చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ట్రైనీ కలెక్టర్ మనోజ్ ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి , పబ్లిక్ హెల్త్ అధికారి ప్రతాప్, జిల్లా ఉన్నతాధికారులు, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల విద్యాలయాలను,

## వసతి గృహాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ . ఏం.మను చౌదరి





సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: గురుకుల విద్యాలయాలు మరియు సంక్షేమ వసతి గృహాల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ నారాయణరావుపేట మండలంలోని గుర్రాలగొంది గ్రామంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర విద్యాలయాన్ని సందర్శించి గురుకులంలోని డార్మెటరీ, స్టోర్ రూమ్, కిచెన్ హాల్ లను పరిశీలించారు. విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా త్రాగునీరుకు ఆర్వో ప్లాంట్ కావాలని ఉపాధ్యాయులు అడిగారు. అనంతరం సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఎదురుగా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న సమీకృత వసతి గృహాల సముదాయ భవనం పరిశీలించి ఈ హాస్టల్లో 235 మంది ఎస్సీ, ఎస్టీ మరియు బిసి విద్యార్థులకు కల్పిస్తున్న ఆవాస మరియు భోజన సౌకర్యాలను పరిశీలించారు. కిచెన్ రూమ్ లో పరిశుభ్రతను, స్టోర్ రూమ్ లో వంట సామాగ్రిని పరిశీలించారు. మెనూ ప్రకారం ఆహారం అందించాలని, హాస్టల్ కు అవసరమైన సంపు నిర్మాణానికి ఈడబ్ల్యుఐడీసీ అధికారులచే ఎస్టిమేషన్ చేసి పంపించాలని, హాస్టల్లో ఇతర ఏ సమస్యలో ఉన్న ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని వసతి గృహ సంక్షేమ అధికారులు మల్లేష్ మరియు సత్యనారాయణ ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట ఇంచార్జి జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి ఎండి. హమీద్ ఉన్నారు.

# జిల్లా కేంద్రానికి చేరుకున్న టీచర్స్, ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఎక్కా

## టీచర్స్ ఎన్నికల విధులు నిర్వహించే నోడల్ అధికారులతో కలెక్టరేట్లో సమీక్ష

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి: ఎన్నికల విధులను నిజాయితీ నిష్పక్షపాతంగా నిర్వహించాలని టీచర్స్, ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఎక్కా నోడల్ అధికారులు ఆదేశించారు.బుధవారం మెదక్ కలెక్టరేట్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఈ నెల 27 న నిర్వహించే మెదక్, నిజామాబాద్ అదిలాబాద్ , కరీంనగర్ ఉపాధ్యాయ శాసన మండలిఎన్నికల పోలింగ్ నిర్వహణపై ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఎక్కా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ నగేష్, ఎన్నికల విధులు నిర్వహించే వివిధ నోడల్



అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా టీచర్స్, ఎన్నికల పరిశీలకులు మహేష్ దత్ ఎక్కా మాట్లాడుతూ నోడల్ అధికారులు. ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రతిది రికార్డు నమోదు చేయాలని, సంబంధిత ఆర్డీవోలు తాసిల్దారులు పర్యవేక్షణ చాలా అవసరమని అన్నారు.



100% ఓటర్ స్లిప్పులను పంపిణీ జరగాలని, పోలింగ్ అధికారులు ర్యాండ్ మైజేషన్ పద్ధతిలో పోలింగ్ సిబ్బందికి కేటాయించాలన్నారు. ఈవీఎంలు ఉండవు కాబట్టి బ్యాలెట్ పత్రాలు ద్వారా బ్యాలెట్ బాక్స్ లలో ఓటు వేయాలని తెలిపారు. నోటా ఉండదని అన్నారు. పోలింగ్ అధికారులుగా రెవిన్యూ అగ్రికల్చర్ పంచాయతీ రాజ్ శాఖల అధికారులు ఉంటారు కాబట్టి వీరికి పోలింగ్ నిర్వహణపై సమగ్ర శిక్షణ అవసరం అని తెలిపారు. ఓటు వేసే వారు విద్యావంతులు కాబట్టి ఏ చిన్న పొరపాటు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. పోలింగ్ సిబ్బందికి ఎన్నికల నిర్వహణపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు.డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కి సకాలంలో చేరుకోవాలని ప్రతి ఒక్కరూ కూడా జిల్లా కలెక్టర్ గారి అరేంజ్ చేసిన వాహనాలలో మాత్రమే వెళ్లాలని ఎవరు కూడా సొంత వాహనాలను వినియోగించి రాదని చెప్పారు. పోలీస్ ఎస్కార్ట్ జోనల్ ఆఫీసర్లాయి వారితో మాత్రమే వెళ్లాలన్నారు.భారత ఎన్నికల సంఘం జారీ చేసిన గుర్తింపు కార్డు ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు ఉదయం 8 నుండి



సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని తెలిపారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ టీచర్స్ ఎన్నికల విధి విధానాలపై క్షుణ్ణంగా వివరించారు. మెదక్ జిల్లా వ్యాప్తంగా ,ఉపాధ్యాయ పోలింగ్ కేంద్రాలు-21 ఉండగా ,1347 మంది ఓటర్లు, తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. ఈనెల 11 వ తారీఖున పీవోస్, ఏపీవోస్ ట్రైనింగ్ నిర్వహించుకున్నామని, 21-02-2025 రోజున రెండో విడతగా పీవోస్ ఏపీవోస్ఓపిఓస్ ట్రైనింగ్ పూర్తి అయిందని తెలిపారు. మైక్రో అబ్జర్వర్స విషయంలో 22 మందినినియమించుకున్నామని తెలిపారు.మైక్రో అబ్జర్వర్కు శిక్షణ ఈనెల 24వ తేదీన నిర్వహిస్తున్నామని వివరించారు.జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పటిష్ట భద్రత కల్పిస్తూ ఎన్నికల నిర్వహణకు సహకరిస్తున్నామని తెలిపారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై పటిష్ట నిఘా ఏర్పాటు చేశామని చెప్పారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి, తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, డిపిఓ యాదయ్య, సంబంధిత ఇతర నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం అందించాలి

## : జిల్లా కలెక్టర్. ఏం.మను చౌదరి



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: గురుకుల విద్యా సంస్థలు మరియు సంక్షేమ వసతి గృహాలలో కామన్ డైట్ మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ ఏం.మను చౌదరి అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరిమ అగర్వాల్ తో కలిసి గురుకుల విద్యాలయాలు, సంక్షేమ వసతి గృహాలలో కామన్ డైట్ మెనూ ఇంప్లిమెంటేషన్ పై ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాల ఆర్సిఓలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి సమీక్షించారు.ఆయా శాఖల వారిగా గురుకులాలు మరియు సంక్షేమ హాస్టల్లో అందిస్తున్న మెనూ వివరాలు మరియు వాటిని అందించడంలో కలుగుతున్న సమస్యలను సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఎదిగేందుకు కామన్ డైట్ మెనూ అన్ని గురుకులాలు మరియు సంక్షేమ హాస్టల్లల్లో కచ్చితంగా అమలు



చేసి విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, మెనూ ప్రకారం ఆహారం అందించని వారిని సస్పెండ్ చేయడానికి కూడా వెనుకాడనని అన్నారు. నాణ్యమైన సరుకులను సరఫరా చేయని సరఫరాదారులను తొలగించి ఇతరులకు అవకాశం ఇవ్వాలని అన్నారు. ఆకుకూరలు, క్యారెట్ ఆహారంలో అధికంగా ఉండేలా చూడాలని అన్నారు. స్నాక్స్ లో మెనూ ప్రకారం తప్పకుండా పండ్లను అందించాలని, ప్రతి గురుకులంలో ఆహార పదార్థాలను రుచి చూసేందుకు ఒకరిని ఇన్చార్జిగా పెట్టి ఆహారం నాణ్యతగా ఉండేలా చూడాలని, విద్యార్థులు ఆహారాన్ని పూర్తిగా ఈనెల ప్రిన్సిపాల్ లు, వసతి గృహ సంక్షేమ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. ప్రతి హాస్టల్లో, గురుకులంలో వంట సరుకుల ఎక్స్పైరీ డేట్ రిజిస్టర్ ను తప్పక మెయింటైన్ చేసి తాజా సరుకులను మాత్రమే వాడాలని అన్నారు. న్యూట్రి గార్డెన్ లను నిర్వహించాలని సూచించారు. డైనింగ్ రూమ్స్, వాషింగ్ రూమ్స్, కిచెన్ రూమ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి గురుకులంలో ఆర్ డిసిఓలు, డిసిఓ లు రాత్రి నిద్ర చేయాలని ఆదేశించారు. పదవ తరగతి విద్యార్థుల రీడింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టి 100% ఉత్తీర్ణత సాధించేలా చదివించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డిఆర్ఓ మరియు ఇన్చార్జి బీసీ డెవలప్మెంట్ అధికారి నాగరాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కౌడిపల్లి లో ఘనంగా శ్రీ మహారాజ్ ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు

కౌడిపల్లి మేజర్ న్యూస్: కౌడిపల్లి మండల కేంద్రము లో ఘనంగా శ్రీ మహారాజ్ ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు బుధవారం సాయంత్రం య-ువజన నాయకులు పోల నవీన్ కుమార్ మరియు సందీప్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం రామాలయం గుడి నుండి డిజే సౌండ్ తో వీధుల నుండి భారీ ర్యాలీని నిర్వహించారు. అనంతరం నవీన్ మాట్లాడుతూ శివాజీ గొప్ప నాయకుడు మరియు పోరాట యోధుడు అని అందరూ నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు సందీప్ కుమార్ , కృష్ణ , మహేష్, గిరి, ప్రవీణ్ గౌడ్, వినయ్ కుమార్, యాదగిరి, జక్కి నజీర్, తేజ, టిల్లు, మరియు కౌడిపల్లి యూత్ సభ్యులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# మీ సేవా కేంద్రాలలో ఆకస్మిక తనిఖీలు : జిల్లా మేనేజర్ కమటం ఆనంద్

సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్ : మీ సేవ కేంద్రాల్లో చేపడుతున్న వివిధ సర్వీసుల నమోదు వివరాలను పరిశీలించడానికి జిల్లా మేనేజర్ కమటం ఆనంద్ కుమార్ బుధవారం జిల్లా కేంద్రంలోని మీ సేవా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు మీసేవ కేంద్రాలను తనిఖీ చేసి నిర్వాహకులకు తగిన సూచనలు చేశారు. మీసేవా సర్వీసులకు నిర్ణీత రుసుము చెల్లించి సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు తెలిపారు, ఈ ప్రక్రియలో మీసేవా నిర్వాహకులు ఎలాంటి అవకతవకలకు తావులేకుండా నిభందనలకు అనుగుణంగా వ్యవహరించాలని తెలిపారు. అధిక రుసుము వసూలుకు పాల్పడితే జిల్లా కార్యాలయములో లేదా 1100 టోల్ ఫ్రీ నంబరుకు ఫిర్యాదు చేసినచో కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




# మహిళలు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

## : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి మహిళా డిగ్రీ కళాశాలలో కామర్స్ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విఫని కార్యక్రమానికి ముఖ్య అతిథి గా హాజరైన కలెక్టర్. విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను పరిశీలించిన కలెక్టర్.**

సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి: మహిళలు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి మహిళా డిగ్రీ కళాశాల కామర్స్ విభాగం ఆధ్వర్యంలో విఫణి కార్యక్రమం ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయం అన్నారు. విద్యార్థులకు విద్యార్థి దశ నుండి మార్కెటింగ్ అవకాశాలపై శిక్షణ ఇవ్వడం ఉత్పత్తులను మార్కెటింగ్ చేయడం పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి అవసరమైన శిక్షలను ఈ కార్యక్రమంలో అందించడం మన విద్యార్థులు భవిష్యత్తులో పారిశ్రామికవేత్తలుగా ఎదుగుతారు అన్నారు. సిఎస్ఆర్ నిధులతో ఈ కార్యక్రమానికి తోడ్పాటున అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ స్థాల్ ల ను కలెక్టర్ పరిశీలించారు. సిఎస్ఆర్ నిధులతో చేయూతన



అందించడం వల్ల విద్యార్థులు భవిష్యత్తు బాటలు వేస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ అరుణ తెలిపారు.

# సూర్య ఎఫెక్ట్



05 Feb 2025 - Page 3

ఆర్ఓబి వద్ద గుంతలు గుంతలు గా మారిన తారు రోడ్డు

-రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు - ప్రతిరోజు ప్రమాదాలు, పట్టించుకోని అధికారులు

కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన రాజీవ్ రహదారిపై కుకునూరుపల్లి ఆర్ఓబి పైన మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు. సిరిసిల్లకు చెందిన బొల్లి రామకృష్ణ అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనంపై సిద్దిపేట నుండి హైదరాబాద్ వైపు వెళుతుండగా ఆర్ఓబీ (అండర్ గ్రౌండ్ రైల్వే బ్రిడ్జి)లో రాజీవ్ రహదారి గుంతలు గుంతలుగా ఉన్న రోడ్డు పై వెళ్తున్నా ద్విచక్ర వాహనం ఉదయం ఏడు గంటలకు అదుపు తప్పి కింద పడడంతో చేయికి తీవ్ర గాయాలైయి అరచేతి వేళ్ళు తెగిపోవడంతో. అతన్ని చికిత్స కోసం హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. గత ఆరెడు నెలల క్రితం వన్ సైడ్ నూతనంగా నిర్మించిన ఆర్ఓబీని ప్రారంభించిన కొద్ది రోజులకే తారు రోడ్డంతా లేచిపోయి గుంతలు గుంతలు గా మారి పోయింది. అంతేకాకుండా అక్కడ ఏర్పాటుచేసిన ఇనుప పట్టీలు బయటకు లేచి వాహనాలు వచ్చినప్పుడు పెద్ద శబ్దం రావడంతో పాటు వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది.అక్కడ ప్రతిరోజు ఒకరిద్దరికి ప్రమాదాలు జరుగుతున్న ఆర్ అండ్ బి అధికారులు కానీ హెచ్ కె ఆర్ వాళ్ళు గానీ కాంట్రాక్టర్ కానీ ఎవరు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కల్పించు గుంతలు గుంతలుగా ఉన్న రోడ్డును మరమ్మత్తులు చేయించి ఇనుప పట్టీ సరిచేసి ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉ




కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: ఆర్ఓబి గుంతల మయంగా మారింది.అని సూర్య దినపత్రిక కథనానికి స్పందించిన హెచ్ కె ఆర్ రోడ్డు సంస్థ,కుకునూరుపల్లి మండల కేంద్రంలో ఆర్ఓబి,రాజీవ్ రహదారిపై గురువారం పాత రోడ్డును తొలగించి నూతన రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు.నాణ్యత ప్రమాణాలు పాటించాలని ప్రయాణికులు గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన

### : జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి







నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మండల్ బాచేపల్లి గ్రామానికి చెందిన బోమిశెట్టి కిష్టయ్య చిలుముల సంగయ్య చిలుముల భూదేవ్వ కి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే సంజీవరెడ్డి ఆదేశానుసారం బుధవారం బాధితులకు అందజేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ నాయకులు కిషన్ నాయక్ శ్రీకాంత్ పెంటన్న రవి కుమార్ శివ కృష్ణ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెల్లో పడకేసిన పారిశుధ్యం

- చెత్తకుండీలు లేక రోడ్ల పక్కనే చెత్త
- నిధులు లేవంటూ చేతులెత్తేస్తున్న పంచాయతీ అధికారులు
- గ్రామాల వైపు కన్నెత్తి చూడని ప్రత్యేక అధికారులు



కొండాపూర్ మేజర్ న్యూస్ : ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమై సంవత్సరం గడుస్తున్న ఇప్పటివరకు స్థానిక సంస్థలా ఎన్నికల ఎన్నికల ఊసే లేదు జిల్లా కేంద్రం కలెక్టర్ ఆఫీస్ కు కూత వేటు దూరంలో ఉన్న మల్కాపూర్ గ్రామంలో రోడ్డుకి ఇరువైపులా నేషనల్ హైవే 165 రోడ్డు పక్కనే చెత్త కుప్పలుగా పడింది నిత్యం ఉన్నత అధికారులు ఈ రోడ్డుపై ప్రయాణిస్తున్నారు. జిల్లా కేంద్రానికి దగ్గరలో ఉన్న మేజర్ గ్రామపంచాయతీ పుష్కలంగా నిధులు ఉన్న గ్రామంలోనే ఇలాంటి పరిస్థితి ఉంటే మిగతా గ్రామాలలో పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు పంచాయతీలో నిధులు ఉన్న పనులు మాత్రం సున్నా గానే మిగిలిపోతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఇళ్ల మధ్యలోనే ఎక్కడబడితే అక్కడ చెత్త వేస్తున్నారు. చెత్త కుండీలు ఏర్పాటు చేయడం చేయకపోవడం వల్ల ఇలాంటి పరిస్థితి పరిస్థితి ఏర్పడుతుంది. డ్రైనేజీ వ్యవస్థ మరీ అధ్వానంగా మారిపోయింది. ఎక్కడ మురికి అక్కడే ఉండడం వల్ల దోమలు ఏర్పడి దోమ కాటు వల్ల డెంగ్యూ మలేరియా వ్యాధి బారిన పడుతున్నారు జనం. కొన్ని గ్రామాల్లో అయితే వీధి దీపాలు కూడా వెలగడం లేదు. ప్రత్యేక అధికారులు గ్రామాల వైపు కన్నెత్తి చూడడం లేదు. సమస్యల గురించి అడిగినా ప్రస్తావించిన నిధులు లేవంటూ నిధులు లేకుండా పనులు ఎలా చేయించాలంటూ అధికారులు చేతులెత్తేస్తున్నారు. ఇప్పటికే తమ సొంత నిధులతో నెట్టుకొస్తున్నామని అధికారులు చెబుతున్నారు. జిల్లాస్థాయి ఉన్నతాధికారులు గ్రామాలలో పర్యటించి పారిశుద్ధం పనులను పర్యవేక్షించి డ్రైనేజీ పారిశుద్ధం పనులను ఎప్పటికప్పుడు సమీక్షించి గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ప్రజలు కోరుకుంటున్నాను.

## వరిలో సస్యరక్షణచర్యలు

- వరిపైరు ఎర్రబడటం జరుగుతుంది ఇది చలి ప్రభావం లేదా..
- కాండం తొలచు పురుగు వలన...
: మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్..

దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: కొత్త వరి వేసే భూములలో జింక్ లోపం వలన కూడా ఎర్రబడవచ్చునని. రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవలెనని మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ తెలిపారు. కాండం తొలచు పురుగు ఆకు కొనలపై గుడ్లు పెట్టి తర్వాత ఆ పిల్లపురుగులు కాండం లోకి వెళ్లి తినడం వలన మొగి చనిపోవును పొట్టదశలో ఈ పురుగు ఆశిస్తే తెల్ల కంకులు వచ్చును దీని నివారణకు పైరు తొలి దశలో కార్టాప్ 4కేజీ గుళికలు లేదా క్లోరంత్రానిలిప్రోలే లేదా బర్రోజ్ లేదా వీర్తకో లాంటి గుళికలు వాడవలెను అనితెలిపారు. పొట్ట దశలో క్లోరో ంసైపర్ మందు 500 ఎం ఎల్ లేదా కొరేజన్ 60 ఎం ఎల్ లేదా కార్టాప్ 50 ఎస్ పి 500 గ్రాము ఒక ఎకరాకు పిచికారీ చేసుకోవాలి అన్నారు. పొట్ట దశలో 20 – 30 కిలోల యూరియా 15 కిలోల పోటాష్ కలిపి వేసుకోవాలనితెలిపారు. వరిలో చౌడు ఉండి ఎర్రబాడుతూ ఉంటే అరబెడుతూ నీటి తడులు ఇవ్వాలన్నారు. దుబ్బాక గ్రామం లో ఎం ఏ ఓ ప్రవీణ్ ఏ ఈ ఓ మనోజ్ఞ రైతులు స్వామి శ్రీనివాస్ రెడ్డి పొలాలను సందర్శించడం జరిగిందని తెలిపారు.

## నీళ్లు లేక పంటలు ఎండుతున్నాయి మహా ప్రభో

-బంజేరుపల్లి కెనాల్ లోకి వెంటనే నీళ్లను విడుదల చేయాలి.. -లేనిపక్షంలో రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తాం.

-బంజేరుపల్లి, కోదండరావుపల్లి గ్రామాల శివారులోని కెనాల్ లో కూర్చొని నీళ్లు విడుదల చేయాలంటూ నిరసన తెలిపిన రైతులు.



సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్: ఆరుగాలం కష్టపడి పండించే పంటకు సాగు నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయని, అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా వారు పట్టించుకోవడంలేదని ఆరోపిస్తూ నారాయణరావుపేట మండలం బంజేరు పల్లి గ్రామానికి చెందిన పలువురు రైతులు వాపోయారు. బుధవారం బంజేరుపల్లి, కోదండరావుపల్లి గ్రామాల మధ్యలో ఉన్న 9 నెంబర్ కెనాల్ వద్ద వారు సాగు నీరు విడుదల చేయాలని కోరుతూ కాలువలో కూర్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం రంగనాయక సాగర్ నుండి పంటల కోసం కాలువల ద్వారా నీటిని విడుదల చేసినప్పటికీ 7, 8 నెంబర్ కాలువల వద్ద కొంతమంది వ్యక్తులు గేట్లను ధ్వంసం చేసి, నీటిని వేరే వైపు మళ్ళించారని, దీంతో తమకు నీరు రాకుండా పోయిందని అన్నారు. ఈ విషయాన్ని ఎన్నో సార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన వారు పట్టించుకోవడంలేదని, రెండు మూడు రోజుల్లోగా సమస్య పరిష్కారం కాకపోతే, తాము రోడ్లపైకి వచ్చి పెద్ద ఎత్తున నిరసన తెలుపుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బంజరుపల్లి గ్రామాలకు చెందిన రైతులు చందు, కొండల్ రెడ్డి, మల్లేశం, శ్రీనివాస్, రాజయ్య, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లెపహాడ్‌లో

చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన కు భూమి పూజ

- గ్రామంలో ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



గజ్వేల్ మేజర్ న్యూస్ : మల్లన్న సాగర్ ముంపు గ్రామమైన పల్లెపహాడ్ లో బుధవారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామంలో శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన కోసం గ్రామ పెద్దలు, యువకుల సమక్షంలో గ్రామ ఎంట్రన్స్ వద్ద భూమి పూజ చేయడం జరిగింది. అనంతరం శివాజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి జై శివాజీ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ యావత్ భరత జాతి సగర్వంగా చెప్పుకునే ధీరుడు, వీరత్వానికి ప్రతీకగా కొలుచుకునే వీరుడు ఛత్రపతి శివాజీ. పుట్టుకతోనే వీరత్వాన్ని పుణికిపుచ్చుకున్న శివాజీ గొప్ప యోధుడే కాదు యుద్ధ తంత్ర నిపుణుడు కూడా. మరాఠా రాజ్యాన్ని స్థాపించాడు. మొఘల్ చక్రవర్తులను ఎదిరించాడు. వారి సామ్రాజ్యాన్ని తన హస్తగతం చేసుకున్నాడు. ఎన్నో కోటలను తన స్వాధీనంలోకి తెచ్చుకుని ప్రజలకు అమోఘ పరిపాలనందించిన బహుజన చక్రవర్తి ఛత్రపతి శివాజీ. మొఘలులను గడగడలాడించి ఆనాడే సమానత్వ సాధనకు ఎంతో కృషి చేశాడు. హిందుత్వాన్ని అనుసరించాడు. అనుక్షణం ప్రజా సంక్షేమం కోసం పాటుపడ్డాడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి, మాజీ సర్పంచులు, మాజీ ఉప సర్పంచులు, మాజీ వార్డ్ మెంబర్స్, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత

మద్దూర్/మేజర్ న్యూస్: మద్దూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలంగాణ మోడల్ స్కూల్, జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో చదివే 380 మంది విద్యార్థులకు బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంగోని సురేష్ గౌడ్ పరీక్ష సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు రాబోయే వార్షిక పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు విద్య నేర్పిన గురువులకు పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు కష్టపడి చదివితే ఇష్టమైన ఫలితాలు సాధించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సోగాల మనోజ్ కుమార్, వంగపల్లి రేబర్తి గ్రామాల మాజీ ఎంపిటిసి కూరెళ్ళ రాజు గౌడ్, బిజెపి మండల అధ్యక్షులు మోకు ఉదయ్ రెడ్డి, పైసా బాలకృష్ణ, నారదాసు సందీప్, రాజు రవీందర్ బిజెపి బిజెవైఎం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## చత్రపతి శివాజీ 395వ జయంతి వేడుకలు

- అంగరంగ వైభవంగా ఛత్రపతి శివాజీ శోభాయాత్ర
- పాల్గొన్న పట్టణ ప్రముఖులు, నాయకులు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : హిందూ సామ్రాట్ చత్రపతి శివాజీ 395వ జయంతి పురస్కరించుకొని సదాశివపేట పట్టణంలో బుధవారం నాడు శివాజీ సేన కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో శివాజీ చౌక్ వద్ద శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన శివాజీ సేన కమిటీ సభ్యులు హిందూ బంధువులు. ముందుగా శివాజీ చౌక్ వద్ద కాషాయం జెండాను ఎగరవేసి శివాజీ విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం సదాశివపేట పట్టణ పురవీధుల గుండా భారీ శోభాయాత్ర నిర్వహించి శివాజీ మహారాజ్ కి జై, జై శ్రీరామ్ అనే నినాదాలతో హెూరెత్తిన సదాశివపేట పట్టణం. ఈ కార్యక్రమంలో యావత్ హిందూ సంఘాల నాయకులు, హిందూ బంధువులు, పార్టీలకతీతంగా నాయకులు, యువకులు పిల్లలు, పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా శివాజీ జయంతి వేడుకలు



కొండపాక మేజర్ న్యూస్ : ఛత్రపతి శివాజీ మహారాజ్ 395 వ జయంతి పురస్కరించుకొని మండల అరె కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అంకిరెడ్డిపల్లి రవీంద్ర నగర్ , దుద్దెడ బందారం కొండపాక వ్యాప్తంగా పలు గ్రామాల్లో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ జన్మదిన పురస్కరించుకొని కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు..అంకిరెడ్డి పల్లి లో చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూల మాలలు వేసి, మహిళలు కోలాటలతో వేడుకలు చేసుకున్నారు.గ్రామ పురవీధుల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు గ్రామంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆరె కులస్తులు మాజీ ఎంపిటిసి బాలాజీ తో పాటు బాసు పాల మధుసూదన్ , ఏర్వడి శివాజీ , కుసుంబ పెంటయ్య ,కిషన్ రావు రాశుల శ్రీనివాస్ నీల సత్యం ముక్కు మహేష్ చెప్యాల మహేష్ సాయిబాబా పరమేశ్వర్ రెడ్డి బట్ట పరచరాములు వరుణ్ తేజ తదితరులు పాల్గొన్నారు.

# బాలాజీ నగర్ కాలనీలో కాలనీవాసుల సహకారంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ప్రారంభించిన దుబ్బాక ఎస్ఐ గంగరాజు

**- ప్రజల రక్షణకు సీసీ కెమెరాలు ఎల్లవేళలా పనిచేస్తాయి - ప్రజల సెన్సాఫ్ సెక్యూరిటీ కి సిసి కెమెరాలు చాలా ముఖ్యం**
**- ఏదైనా సంఘటన జరిగితే నిందితులను గుర్తుపట్టడానికి సీసీ కెమెరాలు కీలక పాత్ర వహిస్తాయి.**

దుబ్బాక సూర్యమేజర్ న్యూస్: దుబ్బాక మున్సిపాలిటి పట్టణ కేంద్రములో సి సి కెమెరాలు ఏర్పాటు చేసిన దుబ్బాక ఎస్ ఐ గంగరాజు ఈ సందర్భంగా ఎస్ఐ గంగరాజు మాట్లాడుతూ దుబ్బాక పట్టణంలో బాలాజీ నగర్ కాలనీలో కాలనీవాసుల సహకారంతో కాలనీ మొత్తం కవర్ అయ్యేవిధంగా 25 కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సీసీ కెమెరాల గురించి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం దానికి కాలనీవాసులు అందరు కూడా సహకరించి నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు పాత్ర కీలకమైనవిఅన్నారు. ఈ కాలనీ ఆదర్శంగా తీసుకొని దుబ్బాక పట్టణ మండల పరిధిలో ఉన్న గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి ముందుకు రావాలని సూచించారు. ప్రజలకు ఎల్లవేళలా సెన్సాఫ్ సెక్యూరిటీ భద్రతాభావాన్ని కలిగిస్తాయని ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా తిరిగితే వెంటనే గుర్తుపట్టవచ్చుని నేరాల నియంత్రణలో కీలక పాత్ర వహిస్తాయని తెలిపారు. సీసీ కెమెరాలతో ఎన్నో కేసులు చేదించడం జరుగుతుందన్నారు. దుబ్బాక పట్టణంలో ఉన్న షాపుల యజమానులు కూడా షాపుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని నేను సైతం కార్యక్రమంలో




భాగంగా ఒక కెమెరా రోడ్డు కనబడే విధంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పట్టణ ప్రజలు వ్యాపారస్తులు యువకులు ప్రజా ప్రతినిధులు సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని సూచించారు.

# ఉత్తర తెలంగాణను నిర్లక్ష్యం చేస్తున్న కేంద్రంలోని బిజెపి సర్కార్

**- విద్యాసంస్థలను గుజరాత్, ఉత్తర్ ప్రదేశ్ లకు తరలిస్తున్న ప్రధాని మోడీ - ఏడాదిలోనే 55 వేల ఉద్యోగాలిచ్చిన ఘనత కాంగ్రెస్ సర్కార్**
**- గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపిస్తే సమస్యల పరిష్కారానికి బాటలు - రాష్ట్రంలో... బిజెపి, బిఆర్ఎస్ పార్టీల చీకటి ఒప్పందం బహిర్గతం - గ్రాడ్యుయేట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో కాంగ్రెస్ ఎన్నికల ఇన్చార్జి, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ**



గజ్వేల్ మేజర్ న్యూస్: ఎన్నికల సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించిన రెండు కోట్ల ఉద్యోగాల కల్పన హామీగానే నిలిచిపోగా, ఉత్తర తెలంగాణను కేంద్రంలోని బిజెపి సర్కార్ నిర్లక్ష్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వ రంగ, విద్యా రంగ సంస్థలను గుజరాత్, ఉత్తరప్రదేశ్ లకు తరలిస్తుందని గ్రాడ్యుయేట్ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, సమన్వయకర్త గుత్తా అమిత్ రెడ్డి, మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నీలం మధు ముదిరాజ్ విమర్శించారు. బుధవారం గజ్వేల్ నియోజకవర్గ స్థాయి సన్నాహక, ఆత్మీయ సమావేశ%శీ% డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎక్కడ లేని విధంగా ఏడాదిలోనే 55 వేల ఉద్యోగాలు కల్పించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని స్పష్టం చేశారు. ఉమ్మడి అదిలాబాద్, మెదక్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల కాంగ్రెస్ గ్రాడ్యుయేట్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపి%శీ%చి సమస్యల పరిష్కారానికి బాటలు వేయాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున నిరుద్యోగులు, యువత, ఉద్యోగ ఉపాధ్యాయులు ఎర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం సులువుగా జరుగుతుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని మేధావి వర్గానికి చెందిన వారిని ఒప్పించి ఓటు వేయించుకునే బాధ్యత తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు చీకటి ఒప్పందాలతో ముందుకెళ్తుండగా, ఇందుకు బిఆర్ఎస్ తమ అభ్యర్థిని నిలపకపోవడం నిదర్శనమని, ఈ విషయ%శీ%పై వారిని చైతన్యం చేయాలని అన్నారు. దేశాన్ని అప్పుల పాలు చేస్తూ కులం, మతం, ప్రాంతం, వర్గాల పేరిట విడదీస్తూ లబ్ధి పొందాలని ప్రయత్నిస్తున్న బిజెపికి తగిన బుద్ధి చెప్పాలని పేర్కొన్నారు. చారిత్రాత్మక, సాహసోపేత నిర్ణయాలతో సీఎం రేవంత్ రెడ్డి పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ చక్కటి ఫలితాలు సాధిస్తున్నట్లు చెప్పారు. ఆర్థికంగా వెనుకబడిన బీసీ, ఎస్సీల అభ్యున్నతికి కృషి చేస్తుండగా, రాష్ట్రంలో చేపట్టిన కుల గణన, ఎస్సీ వర్గీకరణ అమలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ తదితర అంశాలను బిజెపి, బిఆర్ఎస్ జీర్ణించుకోలేకపోతున్నట్లు ఎద్దేవా చేశారు. అంతేకాకుండా ఉపాధి కల్పనలో భాగంగా రాష్ట్రానికి సీఎం రేవంత్ రెడ్డి రూ లక్షా 50 వేల కోట్ల పెట్టుబడులు సాధించగా, ఎన్నో సంస్థలతో ఎంఓయు కుదుర్చుకున్నట్లు తెలిపారు. మాజీ సీఎం కెసిఆర్ ప్రాతినిథ్యం వహిస్తున్న గజ్వేల్ కు ప్రత్యేకత ఉందని, ఆయనను ఎదుర్కోవడం ఆశామాషి కాదని పేర్కొంటూ నేరుగా పోరాటం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే తూ%శీ%కుంట నర్సారెడ్డికి పార్టీ అండగా ఉండడంతో పాటు వివిధ నామినేటెడ్ పోస్టుల భర్తీ, పెండింగ్ సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా గజ్వేల్ నియోజకవర్గంలోని గ్రాడ్యుయేట్లు, ఉద్యోగ, ఉపాధ్యాయులను నేరుగా కలిసి నరేందర్ రెడ్డికి ఓటు వేసే విధంగా పార్టీ శ్రేణులు దృష్టి పెట్టాలని, ఇందుకోసం ఇప్పటి నుండే ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలని సూచించారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన పంట రుణమాఫీ, రైతు భరోసా, రూ 5 లక్షల వ్యయంతో ఇంటి నిర్మాణం, రేషన్ కార్డులు పంపిణీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ 500 కే వంట గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ సరఫరా, రూ 10 లక్షల వరకు కార్పొరేట్ వైద్యం తదితర పథకాలపై ప్రజలను చైతన్యం చేయాలని వివరించారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ చైర్మన్లు మడుపు భూంరెడ్డి, ఎలక్షన్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఆంక్షా రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్లు గాడిపల్లి భాస్కర్, కృష్ణ, నాచగిరి మాజీ చైర్మన్లు లక్ష్మా రెడ్డి, మహేందర్ రెడ్డి, మాజీ ఆల్ల చైర్మన్ జనార్ధన్ రెడ్డి, మెదక్ ఆర్యవైశ్య సంఘం జిల్లా చైర్మన్ పల్లెర్ల రవీందర్ గుప్త, మాజీ ఎంపీపీ మోహన్, నరేందర్, భాస్కర్ రెడ్డి, ఆయా మండలాల బాధ్యులు, నేతలు శ్రీనివాస్ రెడ్డి, లింగా రావు, సందీప్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కిష్టా గౌడ్, రాములు గౌడ్, సారిక శ్రీనివాస్ రెడ్డి, సమీర్, రమేష్ గౌడ్, సుభాష్ చంద్రబోస్, రేగొండ, బూరెం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలు

నిజాంపేట్ సూర్య మేజర్ న్యూస్: నిజాంపేట మండల్ బాచేపల్లి గ్రామంలో బుధవారం హిందూ సామ్రాట్ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు అందులో భాగంగా శివాజీ మహారాజ్ గారి విగ్రహానికి పూలమాలవేసి జెండా ఆవిష్కరణ చేశారు అలాగే బైక్ ర్యాలీ లో జై శివాజీ అంటూ నినాదాలు పలికారు అలాగే శివాజీ మహారాజ్ గారి నూతన విగ్రహం గురించి విగ్రహానికి కావలసిన పనుల గురించి గ్రామ పెద్దలు అందరూ కలిసి చర్చించడం జరిగింది మరియు విగ్రహానికి గ్రామ పెద్దలు యువకులు అందరు కూడా వారి తోచిన ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు మరియు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు



మద్దూరు/మేజర్ న్యూస్ : మద్దూరు మండల కేంద్రంలో రామాలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంగోని సురేష్ గౌడ్ హాజరై బీజేవైఎం నాయకులు రామాలయ కమిటీ సభ్యులతో కలిసి చత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ సన్మార్గంలో నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి సోగాల మనోజ్ కుమార్, రేబర్తి వంగపల్లి గ్రామాల మాజీ ఎంపిటిసి కూరెళ్ళ రాజు గౌడ్, బిజెపి మండల అధ్యక్షులు మోకు ఉదయ్ రెడ్డి, రామాలయ కమిటీ సభ్యులు మద్దూరు పలువురు గ్రామస్తులు, బీజేవైఎం బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేటలో శివాజీ విగ్రహాన్ని

**ఆవిష్కరించిన సంగ్రామ్ మహారాజ్**



పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్ : పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కొత్తపేటలో నూతనంగా ఏర్పాటుచేసిన చత్రపతి శివాజీ విగ్రహాన్ని బుధవారం తెలంగాణ రాష్ట్ర సాధుసంతుల ప్రతినిధి కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రామ్ మహారాజ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చత్రపతి శివాజీ లాగా ప్రతి ఒక్కరు ధర్మ రక్షణ కోసం పాటుపడాలన్నారు.. ఈ కార్యక్రమంలో దుద్యాల పీఠాధిపతి సర్వేశ్వర మహారాజ్ .. ఆర్ఎస్ఎస్ విశ్వహిందూ పరిషత్ బాధ్యులు కొత్తపేట గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులు, గ్రామస్తుల అర్ధనగ్న ప్రదర్శన




గుమ్మడిదల మేజర్ న్యూస్:గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామం ప్యారానగర్ శివారులో జిహెచ్ఎంసి ఏర్పాటు చేయనున్న డంపుయార్డు పనులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం డంపుయార్డు మండల వ్యతిరేక సంయుక్త కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో మెదక్ బాలానగర్ జాతీయ రహదారిపై రైతులు, గ్రామస్తులు పెద్దఎత్తున నిరసన చేపట్టారు. ఇందులో భాగంగా అర్ధనగ్న ప్రదర్శన చేస్తూ తమ నిరసనను వెలిబుచ్చారు. రైతుల పాలిట యమపాశంగా మారే డంపుయార్డును వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. గౌడ సంఘం సభ్యుల రిలే నిరాహార దీక్షలు....

డంపు యార్డు ఏర్పాటును నిరసిస్తూ గుమ్మడిదల మండల కేంద్రంలో గౌడ సంఘం సభ్యులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇప్పటికే రసాయన పరిశ్రమల కారణంగా కాలుష్యమయమైన తమ ప్రాంతం డంపు యార్డు ఏర్పాటుతో తమకు గుదిబండగా మారుతుందని వాపోయారు. పనులు ఆపే వరకు ఉద్యమం ఆపేది లేదన్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా చత్రపతి శివాజీ 395వ జయంతి వేడుకలు

## - మహాయోధుని స్మరించుకున్న యువత - శివాజీ ఆస్థానంలో పద్మశాలీల ప్రత్యేక పాత్ర



కొల్చారం మేజర్ న్యూస్: మెదక్ జిల్లా కొల్చారం మండలం లోని అన్ని గ్రామాల్లో అంగరంగ వైభవంగా శ్రీ చత్రపతి శివాజీ జయంతి వేడుకలు ప్రత్యేక ఆకర్షణలో యువత శివాజీ చిత్రపటాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు చత్రపతి శివాజీ మరాఠా సామ్రాజ్యాన్ని విస్తరించి, ధర్మ స్థాపన కోసం సామ్రాజ్యం స్థాపించిన గొప్ప యోధుడు ఛత్రపతి శివాజీ 395వ జయంతి బుధవారం 19. అయితే, ఛత్రపతి శివాజీ తెలుగు నేలపై నడయాడినట్లు తెలుస్తుంది. అయితే, పుణె, తుల్జాపూర్, పండరీపూర్ మీదుగా 1677 ఫిబ్రవరి నెలలో నారాయణపేట జిల్లా కేంద్రానికి సమీపంలో లోకాయపల్లి రాణి లక్ష్మమ్మ సంస్థానానికి వచ్చినట్లు సమాచారం. జైత్రయాత్ర పేరుతో వచ్చిన శివాజీ సైన్యంలోని కొందరిని ఇక్కడే వదిలి పెట్టి వెళ్లినట్టు ఆనవాళ్లు మహబూబ్నగర్ జిల్లా కోయిలకొండ మీదుగా గొల్కొండకు వెళ్లారంటున్నారు. ఇక, శివాజీ వెంట సుశిక్షితులైన 50 వేల మందితో కూడిన సైన్యం ఉండేది అని పేర్కొన్నారు. శివాజీ రాకకు గుర్తుగా హైదరాబాద్లోని పురానాపూల్ దగ్గర పెద్ద స్మారకాన్ని సైతం నిర్మించారు. అప్పట్లో మహామంత్రి మాదన్న నారాయణపేట ప్రాంతానికి వచ్చి శివాజీని స్వాగతిస్తూ ఆలింగనం చేసుకున్నారని అక్కడ నానుడి. శివాజీ నడుస్తుండగా ప్రజలు పూలవర్షం కురిపించారు. నెల రోజుల పాటు తెలంగాణలోనే ఉండి అనంతరం శ్రీశైలానికి ఆయన తిరిగి వెళ్లిపోయాడని లోకాయపల్లి సంస్థాన చరిత్రలో పేర్కొన్నారు. ఇక, పద్మశాలి, కుర్ని, స్వకుల్ శాలి, జాంద్ర కులస్తులు గతంలో ఛత్రపతి శివాజీ సైన్యంలో కీలకంగా పని చేసేవారు. గద్వాల, పోచంపల్లి, బోధన్, కర్ణాటక, వాడి, గుల్బర్గా, షాపూర్ లాంటి ప్రాంతాల్లో శివాజీ జైత్రయాత్ర కొనసాగింది. అయితే, అప్పుడు సైన్యంలో పని చేసే కార్మికులు తెలంగాణ ప్రాంతంలో ఉంటూ చేనేత రంగాన్ని అభివృద్ధి చేయాలని చెప్పి శివాజీ వెళ్లినట్లు చారిత్రక ఆధారాలు లభించాయి. చేనేత రంగానికి పునాది వేసింది ఛత్రపతి శివాజీ అని ప్రజలు నమ్ముతారు.

# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతిని పురస్కరించుకోని కుకునూరుపల్లి మండల కేంద్రంలోని బుధవారం మండల విశ్వహిందూ పరిషత్ మరియు వివిధ పార్టీల ఆధ్వర్యంలో రామాలయం నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు భారీ శోభాయత్ర విజయవంతం చేశారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ,ముస్లిం రాజ పరిపాలనలో హిందువుల పట్ల నిరంకుశంగా మత మార్పిడి కొనసాగుతున్న సందర్భంగా హిందూ సామ్రాజ్య విస్తరణపై ఛత్రపతి శివాజీ చూపిన చోరువతో నేటి దేశం హిందూ దేశంగా కొనసాగుతుందన్నారు.తన తల్లి జీజీయ బాయి స్ఫూర్తితో హిందువుల ఐక్యత,విస్తరణ కోసం బీకర మైన యుద్ధాలు చేసి ముస్లింల రాజుల నుంచి హిందు వులను కాపాడిన ఘనత శివాజీదే అన్నారు.ప్రస్తుతం దేశంలో ఉగ్రవాదం పెరిగిపోవడానికి దేశంలోని రాజకీయ పార్టీలలో ఐక్యత లేకపోవడమేనన్నారు.హిందూవులు శాంతి కాముకులని,శాంతి సహనంతో ఉండటంతోనే పరాయి దేశస్థులు పెట్రేగిపోతున్నారని అన్నారు.ఈకార్యక్రమంలో ప్యాక్స్ వైస్ చైర్మన్ పి.అమరేందర్,పిఎన్ఆర్ ట్రస్ట్ చైర్మన్ పోల్కంపల్లి నరేందర్ మండల బిజెపి



పార్టీ అధ్యక్షుడు అనుమల సంపత్ రెడ్డి మాంగోల్ తాజా మాజీ సర్పంచ్ పుల్లోజీ కిరణ్ మాత్పల్లి తాజా మాజీ సర్పంచ్ మహిపాల్ మండల ప్రముఖ వెంకటేష్ రాజు, సదానంద్ గౌడ్ గౌరారం కృష్ణ బోనాల రాజు, రాజు గౌడ్,ఉప్పల రాజు,రాంరెడ్డి కె రాజు ఎం రాజు హిందూ బంధువులు పాల్గొన్నారు.

# ఘనంగా చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు




రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలోని నూతన బస్టాండ్ సమీపంలో బుధవారం విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజును చరిత్రలో స్ఫూర్తిదాయకంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భారతదేశంలో భారతీయులంతా చత్రపతి శివాజీ మహారాజ్ అడుగుజాడల్లో నడుస్తూ ఆశయ సాధనకు ప్రతి ఒక్క హిందువు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు శనగపల్లి తిరుపతి, బిజెపి మండల ఉపాధ్యక్షులు సిద్ధరామ్ రెడ్డి,నరేందర్,బండారి ప్రశాంత్,పంజా మహేందర్,వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్,చెర్విరాలచంద్రశేఖర్,రాజిరెడ్డి,బట్ట మహేష్,వినోద్,ప్రవీణ్, విశ్వేశ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# క్షణం ఆలోచించు చిరకాలం జీవించు - మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి





గజ్వేల్ మేజర్ న్యూస్ : గజ్వేల్ మండలంలోని ధర్మారెడ్డి పల్లి గ్రామానికి చెందిన కిరణ్ 18 సంవత్సరాలు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. వర్గల్ మండలంలోని చౌదర్పల్లి గ్రామానికి చెందిన చింతల వెంకటేష్ 33 ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. రెండు కుటుంబాలను మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి గజ్వేల్ లోని గవర్నమెంట్ ఆసుపత్రిలో పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ యువకులు అతి చిన్న వయసులో ఆత్మహత్యలు చేసుకోవడం చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా యువకులు ఏదైనా సమస్యలు ఉంటే తమ తల్లిదండ్రులకు కానీ ఆ స్నేహితుల దృష్టికి తీసుకువచ్చి ఆ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. యువకులు దయచేసి సమస్యకు చావే పరిష్కారమని భావించకుండా సమస్యను ధైర్యంగా ఎదుర్కోవాలని యువకులను కోరారు. యువత ఏదైనా సంఘటన చోటు చేసుకున్నప్పుడు సంయవనం పాటించాలన్నారు కష్టాలు ప్రతి ఒక్కరికి వస్తుంటాయి ఆ కష్టాలను ధైర్యంగా ఎదుర్కొన్నప్పుడే విజేతలుగా నిలుస్తారని తెలిపారు. ఇప్పటికైనా దయచేసి యువకులు ఆత్మహత్య లాంటి ఆలోచనలు మెదడులో తీసుకురాకుండా ప్రతి సమస్యను సున్నితంగా పరిష్కరించుకుని ధైర్యంగా జీవించాలని వంటే ప్రతాప్ రెడ్డి యువకులను కోరారు. ఈ కార్యక్రమంలో మెదక్ డిసిసిబి డైరెక్టర్ జైజాల వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దహన సంస్కారాలకై ఆర్థిక సాయం



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో గ్రామానికి చెందిన కమ్మరి సదానందం బుధవారం మరణించడం జరిగింది.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న మెదక్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ శాసన సభ్యురాలు పద్మాదేవేందర్ రెడ్డి, మృతిని దహన సంస్కరాల కొరకై 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జెల్లా దుబ్బరాజా గౌడ్, మాజిక్ ఆప్షన్ సభ్యులు మొహమ్మద్ గౌస్,వై శ్రీనివాస్ గౌడ్,అంజా గౌడ్,వై.లింగం,రాజాగౌడ్, బాలరాజు,కుమ్మరి శంకర్, పర్శగౌడ్,కేశాల యాదగిరి, కేశాల నారాయణ, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట నుండి బైక్ పై కుంభమేళాకు బయలుదేరిన గ్రామ యువకుడు

రామయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రానికి చెందిన



గ్రామ యువకుడు బజార్ చందుగౌడ్,అతని ఫ్రెండ్ తో కలిసి తన బైక్ పై కుంభమేళా టూ అయోధ్య రామ మందిరం,కాశీ యాత్రకు బయలుదేరారు.ఈ రెండు రోజుల యాత్రకు సంబంధించి సుమారు 1100 కిలోమీటర్ల ప్రయాణం చేయాల్సి ఉండగా రోజుకు 800 కిలోమీటర్లు ప్రయాణం కొనసాగిస్తామని తెలిపారు. పుణ్య గంగా నదిలో స్నానాని ఆచరించి ఆ దేవదేవుడు అయోధ్య రామ మందిరాన్ని దర్శించుకొని కాశీ యాత్రను పూర్తి చేసుకుంటామని తెలిపారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని వెంకటాపూర్ (కె) గ్రామంలో గ్రామానికి చెందిన అక్కల నర్సింలు బుధవారం అనారోగ్యంతో మరణించడం జరిగింది. మృతుని కుటుంబానికి లేబర్ యూనియన్ తరపున 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అక్కల బాల్ రాజు, కోశాధికారి అక్కల రాహుల్, అక్కల నవీన్,యూనియన్ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.